# కొండవలస శ్రీనివాసరావు

# మేడిపండు

"ఏవండీ... ఈరోజుకు పాలబూతుకు వెళ్ళి పాలపేకెట్టు తీసుకురండీ... రేపటినుండి వీధిలోకి తెచ్చే వెండరు దగ్గిర తీసుకుందాం..." చెప్పింది సుశీల.

చదువుతున్న పేపరక్కడ "పడేసి మొదలైంది సాధింపు..." విసుక్కుంటూ లేచాను.

సొంత ఊరు. 'జననీ జన్మభూమి స్వర్గంకంటే గొప్పది! అందుకే నా సొంత ఊరుకు ఎంతో ప్రయత్నం మీద ట్రాన్సఫర్ చేయించుకొచ్చాను. ఎన్ని ఊర్లు తిరి గినా కలిగిన ఆనందంకంటే పుట్టి పెరిగిన ఊరులో జీవించడంలో ఉన్న హాయి వేరు. ఆ చిన్ననాటి ముచ్చటుల ఎంతో హాయి... కష్టమైనా ఇష్టంగా ఉండేది సొంత ఊర్లోనే.

అక్కడక్కడా విసిరేసిన ఇండ్లలా వీధులు... గతుకుల రోడ్లతో, ఊరంతటికీ ఒకటే బావి మంచి నీళ్ళది ఉండే ఊరు మరి ఈనాడు గల్లీ గల్లీకి సి.సి రోడ్లు వీలై నన్ని కుళాయిలు... మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌తో, లెక్కలే నన్ని ఆఫీసులు, విద్యాసంస్థలతో కిక్కిరిసిన జనాల సందడితో బిజీగా ఉండే నా ఊరి ప్రగతిని చూచి నన్ను నేనే మరచిపోయాను.

మా ఊరిమధ్యగా పర్లాకిమిడి రైలుబండి నడిచేది. నౌపడా నుండి గుణుపూర్‌కు నడిచే నాలుగు పెట్టెల బుల్లిట్రైన్‌లో ప్రయాణం ఎంతో 'థ్రిల్లింగ్'గా ఉండేది.

ఆగష్టు 15, జనవరి 26 తేదీలలో ఈ ట్రైన్‌లో టిక్కెట్టు లెస్ ట్రావెల్ చేసేవాళ్ళం. టిక్కెట్టు కలెక్టర్ మమ్మల్ని చూసీ చూడనట్టు వదిలేసేవారు.

అతని మెప్పుకై బోలో స్వతంత్రమాతాకూ జై... గాంధీ తాతకు జై...' అనే స్లోగన్స్ చేస్తూ బుల్లి ట్రైన్‌లో ప్రయాణం చేస్తుంటే అదో ఆనందం... ఉదయం ఆరుగంటల ట్రైన్‌కు బయలుదేరి పర్లా కిమిడిలో మేట్నీ సినిమా చూసి, పదిరూపాయలకు పాతిక జొన్నపొత్తులు కొనుక్కొని ఇంటికి వచ్చేవాళ్ళం... ఇప్పుడు పది రూపాయలకు మూడే జొన్న పొత్తులు. ఆ దినాలే వేరు.

"పదండి... పదండి... పాల ప్యాకెట్లు అయిపోతున్నాయి" నేను నిల్చున్న క్యూలో నిల్చొన్న వ్యక్తి హెచ్చరించగా నా ఆలోచనలకు బ్రేక్ పడింది. కట్టుకున్న లుంగీ కాస్తా గట్టిగా బిగించి లైనులో మరికాస్తా జరిగి నిలుచున్నాను. అప్పుడే గమనించాను. కొందరు పాల బూతులోకి వెళ్ళి పాలప్యాకెట్లు కొనుక్కుపోతున్నారు.

"అదేంటీ... క్యూలో నిల్చున్న మనకివ్వకుండా అలా పాలకేంద్రంలోకెళ్ళే వాళ్ళకు పాలప్యాకెట్లు ఇస్తున్నారు" అడిగాను నా వెనుక వాణ్ణి.

"పలుకుబడిగల వాళ్ళు అలా తీసుకుపోతారు సార్..." చెప్పాడా వ్యక్తి.

"హతోస్మి" అనుకునేంతలో పాలకేంద్రం తలుపులు తెరిచి పాలప్యాకెట్ల అమ్మకం ప్రారంభమైంది. క్యూలో సగంమంది పాలప్యాకెట్లు కొనుక్కోగా పాల ప్యాకెట్లు అయిపోయాయంటూ పాలబూతు తలుపు మూసేశారు.

"ఈరోజు పాలప్యాకెట్ మరి దొరకదు కాబోలు..."

దిగులు పడుతుండగా...

"పాల ప్యాకెట్ కావాలా సార్...? ఎన్ని కావాలి...? ఒకటా రెండా..." నాకేసి ఒకతను అడిగాడు.

అదేంటీ పాలబూతులో అమ్మకాలు బందుచేసి బైట ఇలా పాల ప్యాకెట్లు అమ్ముతున్నారని ఆశ్చర్య పోతుండగా పాల ప్యాకెట్లకై జనాలు అతనిపై ఎగబడ్డారు. ఇక ఆలోచిస్తే లాభంలేదని ఒక లీటరు పాల ప్యాకెట్టు ఇమ్మని యాభై రూపాయల కాగితం ఇచ్చాను. లీటరు పాలప్యాకెట్టుతోపాటు ఇరవై రూపాయల కాగితం ఇచ్చాడు.

లీటరు పాలకు ముప్పది రూపాయలు తీసుకున్నాడేమిటీ...?

"ఈ దినం వినాయక చవితి. మరికాసేపటికి అదీ

దొరకదు'' అంటూ పాల ప్యాకెట్లు అమ్మేవాడు అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

ఒకప్పుడు గేదెను ఇంటికి తోలుకొచ్చి లీటరు చిక్కటి పాలు పది రూపాయలకే పోసేవాడు గొల్ల నర్సింహులు... తలచుకొని నిట్టూర్చాను. వాడన్నట్టు అదీ దొరకకపోతే ఈ దినం వినాయక చవితికి బాధ పడాల్సి వచ్చేది. సదుపాయం జరగాలేకానీ డబ్బు దేముందీ అనుకుంటూ ఇల్లు చేరాను.

❖ ❖ ❖

''ఈ దినం పిల్లల్ని బడిలో చేర్పించాలి'' సుశీల తొందర చేసింది. అప్పటికే సిద్ధంగా ఉన్న పిల్లల్ని తీసుకుని బడికి బయలుదేరాను. ఫోన్ చేసి ఆఫీసుకు ఆ దినం సెలవుపెట్టాను. పిల్లలను తీసుకొని దగ్గరలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెళ్ళాను.

స్కూలుకి వెళ్ళేసరికి బడిలో ఉపాధ్యాయులెవరూ కనిపించలేదు. పిల్లలు మాత్రం గుంపులు గుంపులుగా గోలచేస్తూ ఇసుకలో ఆడుతున్నారు.

ఓ పిల్లాడిని అడిగాను ''మాష్టార్లు రాలేదా...'' అని.

''వచ్చారండీ... అదిగో ఆ హెడ్మాష్టారు గదిలో ఉన్నారు'' చెప్పాడు.

''పిల్లల్ని బడిలో చేర్పిస్తారా...'' అంటూ నా దగ్గర కొకతను వచ్చాడు.

''అవును. మీరెవరు...?'' అడిగాను.

ఈ బడి అటెండర్ను... అటుగా వచ్చే ఓ టీచర్‌ను చూపించి ''అతను జగన్నాథం మాష్టారు. మీరు వారిని కలవండి. పిల్లల్ని జాయిన్ చేయిస్తారు'' చెప్పాడు అటెండర్.

''ఈ పిల్లల్ని బడిలో చేర్పించాలి'' జగన్నాథం మాష్టారి దగ్గరకు వెళ్ళి చెప్పాను.

''ఇలా కూర్చోండి...'' చిన్న స్టూలు చూపించాడు మాష్టారు.

''పిల్లలను ఏ తరగతులలో చేర్పిస్తారు...'' అడిగాడు జగన్నాథం మాష్టారు.

''చిన్నవాడు మూడవ తరగతి. పెద్దవాడు ఐదవ తరగతి'' చెప్పాను.

''ఇంతకు ముందు చదివిన రికార్డు షీట్లు

## సాహితీ క్షేత్రంలో చైతన్యధార

తన కవితా కుఠారంతో
ఆనాటి కులమత మౌఢ్యాల
కుత్తుకలను తెగనరికిన ధీశాలి
సీసపు గాండీవానికి
ఆటవెలదుల ఈటెలను
శరాలుగా సంధించి
అక్రమార్కుల గుండెలు చీల్చిన ధనుర్ధారి
విప్లవమానవ మతాభినివేశంతో
కరుణరసం కలబోసి
భరతమాతకు కల్పనాకల్ప
కవితా మందిరాలు కట్టిన మహాశిల్పి
ప్రకృతి పరిశీలనలో
అత్యంత మధురోహలను మేళవించి
ఖండకావ్య కుసుమాలను
పూయించిన తోటమాలి
నిర్మల నిర్జాతి సంఘమే నా ఆదర్శమంటూ
మానవతా వీణను మీటిన మహోన్నతుడు
తెలుగుతల్లికి ముద్దుబిడ్డడై
ఏనుగు అంబారీలపై ఊరేగి
గండపెండేరాలతో, పౌరసన్మానాలతో
కీర్తినిపొంది, తరుగు లేదునాకు
విశ్వనరుడను నేనని చాటి
సాహితీ క్షేత్రంలో 'చైతన్యధార'యై
నిలిచిన పద్యకవి యుగద్రష్ట మన జాషువ

సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు

# మద్యం ఉద్యమం

పదవిలోన ఉన్నప్పుడు
కనిపించదు ప్రజల బాధ
కళ్ళున్న కపోతాలకు
అధికారపు మదం మత్తు
ఎదుటివారి అందలాలు
వెక్కిరించిన కలుగు వ్యధ
ఓటు కొరకు నోటు, మందు
పదవి కొరకు విందు మందు
ధనము కొరకు ముందు మందు
అవకాశపు వాదంలో
విస్తరించు దారుల, సారా
కన్పించును సిరితల్లిగ
యోచించిన మనసారా
ప్రజల శక్తి పెరిగి 'తేనే'
అమ్మకాల జోరు కలదట
ఓడిపోతే ఉద్యమాలు
ఓటు కొరకు చోద్యాలు
ఒళ్ళు గుల్లజేయు మందు
ఒక్కసారి కన్పించును
సర్కారుకు పంట పొలము
ప్రజల దున్ని పండించగ విత్తనాలు
ఇది హృదయపు మాదికాదు
తన్ను తాను నమ్మలేక
అమ్ముకునే ఆత్మసృష్టి
ఎవ్వరేమి చెప్పినా
ఎంతమాట మార్చినా
కీడు తాగుబోతులకే
నాకు జోడు నేడు జోడు
చెడు కోరును మందుకన్య
వ్యభిచారపు వేశ్యకన్న
చేటు చేయు కీటకం
ఉద్యమాలు బూటకం
చేవజంపు మూలకం
మత్తుపెంచు దోపకం

**మూనామూర్తి**

తెచ్చారా...'' అడిగాడు మాష్టారు.

''తెచ్చానండీ'' కవర్లో ఉన్న రికార్డు షీట్లు తీసి మాష్టారికిచ్చాను.

రికార్డు షీట్లు పరిశీలనగా చూసి ''పై జిల్లా నుండి వచ్చారన్నమాట... రికార్డు షీట్లు పై డి.ఇ.ఓ కౌంటర్ సైన్ చేయించాలి...'' అన్నాడు మాష్టారు.

''గెజిటెడ్ ఇన్స్పెక్టరు చేత సైన్ చేయించానండీ... స్టేటు మారితే డి.ఇ.ఓ చేత సైన్ చేయించాలట.

''ఏమిటో జిల్లాకొక రూలు... హెడ్మాష్టరు ఒప్పుకుంటారో లేదో... ఈ తంతులో పిల్లల అడ్మిషన్లు ఆలస్యమైతే పిల్లల అటెండెన్స్ లాసవుతుంది'' అంటూ అదో రకంగా నా వంక చూశాడు జగన్నాథం మాష్టారు.

''రికార్డు షీట్లు ఇచ్చేవారు అఖ్ఖర్లేదన్నారు. మీరేమో డి.ఇ.ఓ సంతకం కావాలి అంటున్నారు. మరి నన్నిప్పుడేం చేయమంటారు'' కాస్త విసుగు చూపించాను.

''మీరిలా విసుక్కుంటే పనులు కావు. అపై పిల్లల అడ్మిషన్లు ఆలస్యమై అటెండెన్స్ లాసవుతుంది. మరదంతా చూసుకోవాలి కదా. హెడ్మాష్టరికి నచ్చజెపుతాను. డి.ఇ.ఓ కౌంటరు సైన్ గురించి మేమే చూసుకుంటాము. మీరెక్కడికీ తిరగఖ్ఖర్లేదు'' నావంక అదోలా చూస్తూ అన్నాడు మాష్టారు.

''అయితే నన్నిప్పుడేం చేయమంటారు'' సహనం కోల్పోయాను.

''చూడండీ మీరిట్లా చిరాకుపడితే లాభంలేదు. పిల్లల అడ్మిషన్లు దగ్గర జాగ్రత్తగా ఉండాలి. మరందుకే, ఓ ఐదొందల రూపాయలు నాది కాదనుకుంటే...'' నాతో గుసగుసలాడాడు మాష్టారు.

ముందీ అడ్మిషన్ ఫారాలు నింపండి... టేబిల్

సొరుగు నుండి పావుటావు సైజు అడ్మిషన్ ఫారాలు రెండు తీసి ఇచ్చాడు మాష్టారు.

అడ్మిషన్ ఫారాలు ఇద్దరు పిల్లల పేరున నింపి రికార్డు షీటులు వాటికి జతపరచి ఇచ్చాను.

దాంతోపాటు ఓ ఐదు వందల రూపాయలు నోటు ఇచ్చాను జగన్నాథం మాష్టారికి.

జగన్నాథం ముఖంనిండా నవ్వు పులుముకొని ''ఇక మీరు నిశ్చింతగా ఉండండీ... పిల్లలు అడ్మిట్ అయి పోయినట్లే...'' అన్నాడు.

''మీరు రెవెన్యూ డిపార్టుమెంటులో పనిచేస్తు న్నారా...'' అడ్మిషన్ ఫారాలు చూసి అడిగాడు జగ న్నాథం.

''ఆఁ...'' నిస్పృహతో అన్నాను.

''అలా నిర్సపోతారేమండీ... రెవెన్యూ డిపార్టు మెంటు అంటే అన్ని విధాలా రాజ డిపార్టుమెంటు...'' అంటూ అదోలా చూశాడు జగన్నాథం.

''ఒకప్పుడలానే అనేవారు. కానీ ఇప్పుడు పవర్సు అంతా తీసేసి పని భారం పెంచేశారు'' అన్నాను.

''అయినా దానికుండవలసింది దానికే ఉంది...'' అన్నాడు అదోలా.

అయినా ఇతడేమిటీ దానికుండవలసిందంటాడు... ఇతని ఉద్దేశం ఏమిటీ. అయినా అవసరం నాదీ... సాగ దీయడం మంచిదికాదు. అనుకుని ''పిల్లల అడ్మిషన్‌లో మరే కొర్రీలు పడకుండా చూడండి'' అన్నాను.

''రండి హెడ్మాష్టరుగార్నీ కలుద్దాం...'' అంటూ హెచ్.యం దగ్గరకు నన్ను, పిల్లల్ని తీసుకెళ్ళాడు జగ న్నాథం.

''ఈ ఇద్దరు పిల్లలు మన బడిలో చేరుతున్నారు. ఇవిగో రికార్డు షీట్లతో అప్లికేషన్ ఫారాలు...'' హెచ్.యంకు అందించాడు జగన్నాథం.

''నమస్కారం సార్...'' హెచ్.యం.ను విష్ చేశాను.

''వారు రెవెన్యూ డిపార్టుమెంటులో పనిచేస్తున్నారు సార్...'' చెప్పాడు జగన్నాథం.

''అయితే తాలూకాఫీస్ పనులేవైనా ఇతని ద్వారా తొందరగా అయిపోతాయన్నమాట...'' అటెండర్ పళ్ళి కిలిస్తూ అన్నాడు.

ఇక్కడ ఒక్కో వ్యక్తి మాటలు నాకు కంపరమెత్తు తోంది. అయినా తమాయించుకున్నాను.

''ఇక మీరు వెళ్ళండి... పిల్లలు అడ్మిషన్ అయిపోయి నట్లే....'' అన్నాడు జగన్నాథం.

## జాబిలిరావే!

**ఓ** బాపుబొమ్మ
నీ అందం చూసి జాబిలి తెల్లబోయింది
పోటీకి వచ్చావని కలవరపడింది
మబ్బుల్ని, తారల్ని
నేలని, నింగిని, నీలదీసి అడగమంది
ఇంతలోనే నీ ప్రియుడు చేరే నీ చెంత
తీరింది జాబిలి చింత
హాయిగా... మనసారా
నవ్వింది జాబిలి
ఆ నవ్వే వెన్నెలై కురిసింది

## జీవితం

**జీ**వితం
కష్టసుఖాలతో
ఎన్నో మలుపులతో
తిరిగే పయనం
ఎందాకో ఎవరికి తెలియదు
ఆరిపోయే వరకు ఆగదు
ఈ జీవిత పయనం
బ్రతుకు తెరువులో బలైపోతూ
కష్టాల బ్రతుకులో నలిగిపోతూ
జీవితబాటలో
సాగిపోయే జీవితకాలం
ఎందాకో ఎవరికి తెలియదు

శ్రీ కాళహస్తి వెంకటశేషగిరిరావు

''పిల్లల్ని రెగ్యులర్‌గా పంపిస్తుండండి...'' చెప్పారు హెడ్మాష్టరు.

''అలాగే వస్తాన్ సార్...'' అంటూ హెచ్.యం. గది నుండి బైటపడ్డాను.

బడి విచిడిపెట్టే టైముకు వస్తాను. జాగ్రత్త అంటూ పిల్లలకు చెప్పి ఇంటికని బయలుదేరాను.

''పిల్లలు అలవాటు పడేవరకు నేను వారిని ఇంటి దగ్గర దిగబెడతాలెండి... మీకెందుకా శ్రమ...'' అంటూ పళ్ళికిలించాడు అటెండర్.

వాడి నవ్వు అర్థం చేసుకొని ఓ ఇరవై రూపాయల నోటు తీసి అటెండర్‌కిచ్చాను.

''పిల్లల గురించి మీరేం వర్రీ కాకండి సార్. వారి పూచీ నాది. మీరిక వెళ్ళండి...'' వంగిపోతూ అన్నాడు అటెండర్.

''సరే మరి నేను వస్తానంటూ...'' బడినుండి బైటపడ్డాను.

''పిల్లల్ని బడిలో చేర్పించేశారా... అబ్బ పెద్ద బరువు తీరింది. నెల్లాళ్ళ నుండి పిల్లల చదువు సరిగా సాగలేదు. అదిప్పుడు తీరింది'' నా శ్రీమతి తృప్తిగా నిట్టూర్చింది.

పిల్లల అడ్మిషన్‌లో పడిన పాట్లు ఆమెతో చెప్పి ఆమె మనసు పాడుచేయలేక ''పిల్లల్ని బడిలో చేర్పించేశాను. ఇక వారి చదువుగురించే కాస్త శ్రద్ధమహించాలి'' అన్నాను.

## మన స్వప్నం

ఇక చాలు
ఈ ఈర్షలూ-ద్వేషాలూ
ఇకచాలు
ఈ కక్షలూ-కార్పణ్యాలూ
ఈ షడ్వర్గాలవల్లనే
అన్ని కష్టాలు
అక్రమాలవల్లనే
అన్ని నష్టాలు
మానవుడు ముందు
జ్ఞాని కావాలి
విజ్ఞాన తేజస్సు ప్రసరిస్తేనే
అజ్ఞాన తిమిరం మాయం
తనను తాను మనిషి తెలుసుకుంటనే
జనాన్నీ తెలుసుకుంటాడు
జనాన్ని తెలుసుకున్నవాడే
జగాన్ని జయిస్తాడు
మంచితనం తనతోడన్నవాడు
మంచిని ప్రేమిస్తాడు
మంచికోసం తపిస్తాడు
మంచిని పంచుతాడు
మనిషి జ్ఞాని ఐతే
మానవత్వం పరిమళిస్తుంది
మానవత్వం పరిమళించిననాడు
ఉండవు
ఈ ఈర్షలూ-ద్వేషాలూ
ఈ కక్షలూ-కార్పణ్యాలూ
మనస్వప్నం
మానవతా ప్రపంచం
అప్పుడే లోకం
సుందరనాకంగా దీపిస్తుంది
అందుకే
మనిషికి కావాలి
ఆత్మావలోకనం
అంతరంగ శోధనం
మనస్వప్నం
మానవతా ప్రపంచం

డా॥ తిరునగరి

''ఆ మాట మీరు చెప్పాలా... అది సరేగానీ మన వీధి మొదట్లో ఉండే సినిమా హాల్లో మంచి సినిమా ఏదో వచ్చిందట... ఈరోజు చూద్దామండీ'' అంది నా శ్రీమతి.

''అదీ ఇప్పుడు ముఖ్యమైన పనేనా... సర్లే తీరికలేని పనులతో విసుగెత్తిన మనసుకు కాస్త ఆనందం కలిగించే సినిమాకెళదాం...'' అన్నాను.

సినిమా టిక్కెట్లు తీసి థియేటర్లోకి వెళ్ళాము. పిల్లలు యూరినల్స్‌కని బయటికి వెళ్లారు.

''ఏమిటో సుశీ ఈ ద్వంద్వార్థ సినిమా...'' ఓరకంట చూస్తూ అడిగాను.

''అది అడగడానికేనేమిటి ఇంతవరకూ కాచుకూచున్నారు? సినిమా చూడబోతూ అడగడమెందుకూ..?'' చురచురలాడింది సుశీల.

ఇంటినుండి తెచ్చిన జంతికలు, సున్నివుండలు పిల్లలకిచ్చింది సుశీల. సినిమా స్టార్ట్ అయింది. అంతా సినిమాలో నిమగ్నమై చూస్తున్నాము.

హీరో హీరోయిన్‌లు ఒకరిపై ఒకరు దొర్లుతూ అర్ధ నగ్న దుస్తులతో హీరోయిన్ చేసే విన్యాసాలు జుగుప్స కలిగిస్తున్నాయి. దానికి తోడు డిజిటల్ సౌండ్ బాక్స్ హోరెత్తిస్తూ ద్వందార్ధ సినిమా పాట కర్ణకఠోరంగా ఉంది. ఒకప్పటి మనసుకు హాయి కలిగించే ప్రాణం లేచొచ్చే సంగీతం పాట ఏదీ... అనుకునేంతలో సినిమా ఇంటర్‌వెల్ ఇచ్చారు.

కూల్‌డ్రింక్స్ ఇప్పించి పిల్లల్ని తీసుకొని హాలు బైటకొచ్చాను.

''నాన్నగారండీ... ఆ ఆంటీ చిన్న గుడ్డలు కట్టుకుందేమిటండీ... ఏం బాగాలేదు... ఆల్లిద్దరూ అలా దెబ్బలాడుకుంటున్నారెందుకూ... అలా ఆడమగ దెబ్బలాడుకుంటారా...'' మా చిన్నవాడడిగాడు.

''లేదు నాన్న సినిమా వాళ్ళు అలాంటి బట్టలే వేసుకుని పాట పాడుతారు. అలా ఒకరిపై ఒకరు పడి పాడుకుంటారు...'' నచ్చజెప్ప ప్రయత్నించాను.

''అయినా చక్కగా చీరకట్టుకొని అమ్మలా వుంటే ఎంత బావుంటుందీ'' అన్నాడు మా చిన్నవాడు.

నాగరికత ముసుగులో నేటి సంస్కృతి ఇలా దిగజారిపోతున్నందుకు ఏమనుకోవాలి? పిల్లల్ని తీసుకొని హాల్లో సీట్లలో కూర్చున్నాం. సినిమా ఎలాగో అయిందనిపించి ఇంటికి చేరాము.

''సినిమా ముందు అంత హుషారుగా ఉన్న మీరు సినిమా చూశాక అలా డల్‌గా మారిపోయారు'' రాత్రి పక్కలో చేరుతూ అడిగింది సుశీల.

చిన్నవాడడిగిన ప్రశ్నల గురించి ఆమెతో చెప్పి ఆమె మనసు పాడుచేయలేక ''తీరికలేని పని ఒత్తిడివల్ల కాస్త డల్ అనిపించింది. ఇప్పుడు ఆల్‌రైట్‌గానే ఉన్నాను'' అన్నాను.

''రాత్రి పక్కలో మీరెప్పుడు ఆల్‌రైట్ కదా...'' నన్ను తనవైపు తిప్పుకుంటూ ముసిముసిగా నవ్వుకొంది సుశీల.

❖ ❖ ❖

ఆ దినం రెండవ శనివారం.

ఆఫీసుకు సెలవైనా కొద్దిగా పని వుంటే చూసుకొని అలా బజారులోకి వెళ్లాను. రైస్‌షాపుకు వెళ్ళి

''మంచి బియ్యం పాకెట్ పాతిక కేజీలది ఇవ్వండి...'' అడిగాను.

''అరే... మీరు శ్రీనివాసరావు గారు కదూ...?'' ఆశ్చర్యంగా అడిగాడు షాపు యజమాని.

''అవును... మీరెవరూ...? మీకు నెనెలా తెలుసు?'' అడిగాను.

''అయ్యో... క్లాసుమెట్‌ను అంత తొందరగా మర్చిపోతే ఎలా..? నేను తంగుడు ఆనందరావుని. నీవు, నేను క్లాస్‌మెట్స్‌మి కదా. నన్ను తంతుడు గుడు... గుడు...'' అని ఉడికించేవాడివి.

స్కూలు రోజులు గుర్తు చేశాడు ఆనందరావు.

''నీవు తంగుడు ఆనందరావువా... అప్పుడు సన్నగా పూచికపుల్లలా ఉండేవాడివి. ఇప్పుడు బాగా దుక్కతన్ని పోల్చుకోవడానికి వీలులేకుండా పోయావు. నీవైనా గుర్తించావు... చాలా ఆనందంగా ఉంది నిన్ను చూస్తుంటే... దుక్క చేగోడీలు తెచ్చి ఇచ్చే ఆనంద రావుని ఎలా మర్చిపోగలను...'' ఆనందరావును మన సారా ఆలింగనం చేసుకున్నాను. అతడు కూడా చాలా హ్యాపీ ఫీలయ్యాడు.

స్కూల్ డేస్, ఎవరెవరు ఎక్కడ ఉంది, ఏం చేస్తుంది వాడికి తెలిసినంతవరకూ చెప్పాడు. ఉరివి నాగ భూషణ రావు ఐపిఎస్, ఢిల్లీలో ఉన్నాడు. కొల్లూరు మల్లికార్జున రావు ఛీఫ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖలో పనిచేసి హైదరాబాద్‌లో ఉన్నాడు. జంధ్యాల సుబ్బారావు ఐపిఎస్‌కు సెలక్టుకాలేదు కాని డిప్యూటీ రిజిస్ట్రార్ కోపరేటివ్స్‌లో పనిచేసి శ్రీకాకుళంలో సెటిలయ్యాడు.

వమానేపల్లి సత్యనారాయణ కథారచయిత అయ్యాడు. అతడుకూడా కాలేజీ లెక్చరర్ అయి ప్రస్తుతం యలమంచలిలో ఉన్నాడు. ఇలా మన బ్యాచ్

స్టూడెంట్లు అందరూ మంచి పొజిషన్‌లో ఉండి బాగు పడినవారే... చెప్పుకొచ్చాడు ఆనందరావు.

"ఎంత బాగా చెప్పావు. వారిని తలచుకుంటే మన స్కూల్‌డేస్ జ్ఞాపకం వచ్చి చాలా ఆనందంగా ఉందిరా ఆనందం..." అన్నాను.

"నీవడిగిన బియ్యం ప్యాకెట్టు లేదుకానీ, ప్యాకెట్టు బియ్యంలానే ఉంటుంది. లూజ్‌ది ఇస్తాను. కాస్త చౌక కూడా. కానీ బియ్యం మాత్రం సూపర్. నేనూ అదే బియ్యం తింటున్నాను. మనలాంటి వాళ్ళకు చీప్‌కు చీప్... క్వాలిటీకి క్వాలిటీ... అంటూ మచ్చుకు కొన్ని బియ్యం తెచ్చి చేతిలోపోశాడు.

బియ్యం బాగానే ఉన్నాయి... రద్దు కూడా లేదు. అయినా 'చీప్' అంటున్నాడుకొని "ఎంత రేటు...?" అడిగాను.

"ఆఁ... నీ దగ్గర నాకు రేటేమిటి... పదిహేను రూపాయలకే కేజీ బియ్యం ఇస్తాను తీసుకెళ్ళు..." అన్నాడు.

ఎంత అభిమానమైనా వ్యాపారం దగ్గిర షావుకార్లు ఖరాఖండీ కదా... వీడేమిటీ ఇంత చౌకగా ఇస్తానంటున్నాడు. ఇందులో ఏదో మతలబు ఉందనిపించింది. అదే అడిగాను... ఏంటానందరావ్... మంచి బియ్యం అంటున్నావ్... ఇంత చవగ్గా ఇస్తున్నావ్..." అనుమానంగా చూశాను ఆనందరావు వంక.

నా ఫీలింగ్ గ్రహించిన ఆనందరావు కొంచెం తొట్రుపడి "అబ్బే... నీ దగ్గర దాపరికం నాకేంటి గానీ... ఇది రేషన్ బియ్యం. రేషన్ బియ్యం తినలేని వాళ్ళు నాకు ఇస్తున్న బియ్యం. నాకు కాస్త లాభసాటిగా ఉందని ఈ బియ్యం తీసుకొని నీలాంటి తెలిసిన వాళ్ళకే కాస్త చౌకగా ఈ బియ్యం ఇస్తున్నాను. నిజానికివి రేషన్ బియ్యం అయినా సూపర్ బియ్యం. తింటే తెలుస్తుంది" చిదంబర రహస్యం చెప్పాడు.

ఆనందరావు మాటలకు హతాసుణ్ణయ్యాను. బడుగు వర్గాల వారికి ప్రభుత్వం వారు ఇచ్చే అనేక పథకాల్లో ఈ బియ్యం ఒకటి. ఇదే బియ్యం పబ్లిక్‌గా కిలో ముప్పది నలుబది ఉండగా బలహీన వర్గాల వారికి

## ఏదీ! నిజమైన స్వాతంత్ర్యం

వచ్చింది స్వాతంత్ర్యం
ఇచ్చింది స్వేచ్ఛకు స్వాగతం
బ్రద్దలు చేసింది
బానిస శృంఖలాలను
మట్టిగలిపింది వెట్టి చాకిరీని!
దక్కింది ఫలితం వీరుల పోరాటాలకు
పండించింది అమరజీవుల త్యాగఫలితాల్ని
త్యాగమూర్తుల రక్తతర్పణంతో
జాతి తరించింది
బ్రిటీష్ ముష్కరుల పీడ పలాయనమయింది
తెచ్చారు స్వాతంత్ర్యం ప్రాణాలు తెగించి
పీల్చుకొమ్మన్నారు హాయిగా స్వేచ్ఛావాయువుల్ని
ఆగిపోయినామనుకున్నాము రక్తపుటేరులు
పొగినాయి ఎదలో సంతోష తరంగాలు!
స్వాతంత్ర్యం వచ్చింది స్వార్థం హెచ్చింది
నాయకులలో లోపించింది నిజాయితీ
గతి తప్పింది మోసాలతో దేశప్రగతి
పదవీవ్యామోహం తారాపదానికి ఎగసి
పీడిత స్వభావం పెరిగి పేదల
బ్రతుకుల్ని దహించివేస్తోంది
భూకబ్జాల రాజకీయ రాక్షసి కోరలు చాచి
ప్రజలకు నీడలేకుండా తరుముతోంది!
కులమతాల కొట్లాటలు
కిడ్నాపుల క్రూరత్వం
ఎన్‌కౌంటర్ల అకృత్యాలు
మానభంగముల పైశాచికత్వం
శాడిస్టుల అరాచకత్వం

24

23 బాంబుదాడుల దౌష్ట్యం
రౌడీమూకల రణరంగం
నిరుద్యోగుల నిర్భాగ్యం
పేదలకందని చట్టాలు
ధనవంతుల దర్జాలకవి చుట్టాలు!
అధికధరలు కల్తీ సరకులు
ప్రజల్ని పట్టుకుని పీడిస్తున్నవి ఇవన్నీ
హరిస్తున్నవి మనస్వాతంత్ర్యాన్ని!
ఎవరికొచ్చిందీ స్వాతంత్ర్యం
ధనవంతులకూ దళారులకూ
దేశభక్తిలేని బడాచోరులకూ!
కుర్చీలురకు కుర్చీలిస్తూ వుంటే
నేరస్తులెందరో నాయకులౌతున్నారు
ఎవరైనవస్తే నిస్వార్థసేవలు
చేయాలనే సంకల్పంతో
గద్దెనుంచి లాగేయాలనే
ప్రయత్నాలకు తంత్రాలతో
చేస్తారు నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ
వేడుకలు
వీరికన్నా బ్రిటీష్ వారే
మిన్న అనిపించుకుంటున్నారు
తమ ప్రసంగాలతో పథకాలతో
ప్రజల్ని మోసబుచ్చుతారు
మహాత్ముల్ని తలచుకుని
ఆత్మద్రోహం చేసుకుంటారు
మిత్రమా? రాలేదు మనకింకా
నిజమైన స్వాతంత్ర్యం
దోపిడీలకు దౌర్జన్యాలకూ
మనమింకా బానిసలం!

మల్లెమొగ్గల గోపాలరావు

కారు చౌకగా ఇస్తున్నారు. ఆ బియ్యం ఇలా బ్లాక్ మార్కెట్ అవు తుంది.

"పేదవారి అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వ పథకాలకు నీలాంటి స్వార్థపరులిలా తూట్లు పొడు స్తుంటే... ప్రభుత్వం ఎన్ని పథకాలు చేసినా పేదవారికవి చేరలేదనే గోల వినిపించలేదా... ప్రభుత్వ పథకాలతో ఎంతో అభివృద్ధి చెందుతుందనేది 'వాపు చూసి బలు పులా తయారయింది' అనేది నీవు గ్రహించలేదా... ఆనందరావ్?" కాస్త కఠినంగా అడిగాను.

"నాది తప్పే శ్రీనివాసరావు గారూ... పంటలు పండించుకునే వారు కొందరు ఇలా తెల్లకార్డులు పుట్టించి తెచ్చుకునే సరుకులు తినలేక అమ్ముతుంటే నావంటి వ్యాపారస్తులు కక్కుర్తిపడుతున్నాం. అయినా నాది తప్పే ఇకపై ఇలాంటి వ్యాపారం చేయనని మాట ఇస్తున్నాను. నన్ను నమ్ము..." నా రెండు చేతులు పట్టుకుని బ్రతిమలాడాడు.

చిన్ననాటి స్నేహితుడు... క్లాస్‌మెట్‌ని కలిసిన ఆనందం అంతలోనే అడుగంటింది. సొంత ఊరు స్వర్గం కంటే గొప్పదని తలచి ఇలా ట్రాన్స్‌ఫర్ చేసుకొని వస్తే నా ఊరు ఇలా తయారైనందుకు చాలా బాధపడ్డాను. 'మేడిపండు'లా పైన నిగారిస్తూ లోన పురుగులు పట్టి నట్లు ఎంతో అభివృద్ధి చెందిన నా ఊరు అసలు రూపా నికి నేనేమని చింతించను.

ప్రభుత్వాలు ఎన్ని పథకాలు చేసి అభివృద్ధి పరచినా ఆనందరావులాంటి చీడపురుగులు ఆ పథకాలకు తూట్లు పొడుస్తూ దొల్లతనం చూపిస్తున్నారు.

ఇటువంటి చీడపురుగుల్ని ఏరిపారేయాలి... అప్పుడే నా ఊరు, నా దేశం ఎంతో అందమైంది భాగ్య వంతమైందీ... అనిపిస్తుంది అనుకుని.

"సరే. నీ మాటలు నమ్ముతున్నాను. ఈ వ్యాపారం మానేయ్... నిన్ను చిన్ననాటి స్నేహితుడిగా ఏం అనలేక, చేయలేకపోతున్నాను. అయినా బీ్రేవ్... ఆనందం బియ్యం సంగతి రేపు చెపుతాను. మరి వస్తా"నంటూ ఇంటిదారి పట్టాను. ■